భమిడి వెంకటేశ్వర్లు

# "తల్లి ఒక సత్యం"

పాపాయమ్మ రాయించిన ఉత్తరం గోపాలంకు కలవరాన్ని రేపుతూనే ఉంది. ఎన్నిసార్లు చదివాడో పాపం ఓవైపు జాలి, సానుభూతి... మరోవైపు కోపం, కసి... గోపాలం మనసు మనసులో లేదు. ఏదో కీడు సూచిస్తూ భయాన్ని, బెంగనీ కలిగిస్తోంది. ఏం చేయాలో తోచటం లేదు.

గోపాలం ఆలోచిస్తున్నాడు. "తను ఎందుకిలా ఆలోచిస్తున్నట్లు... తను ఆవిడకు ఏం లోటు చేశాడని... తల్లి చేస్తున్న ప్రచారం ఏమిటి... నాడబ్బుకు, శ్రమకు విలువ లేదా... ఎంత చేసినా తృప్తి పడనివారికి ఎందుకు చేయాలి"

పాపాయమ్మ గోపాలం తల్లి. అరవై ఏళ్ళ క్రితం జన్మనిచ్చిన అమ్మ. తను పుట్టడమే అనారోగ్యంగా పుట్టాడుట. అయిదేళ్ళవరకూ ఏదో రోగమేనట. ఎంతోమంది డాక్టర్లు తనని పరీక్షించారట. ఎన్ని మందులు మింగించారో ఎన్ని ఇంజక్షన్లు చేయించారో ఎంతడబ్బు ఖర్చు అయిందో... తనని చూసి నాన్న విసుక్కునేవాడు. అసహ్యించుకునేవాడు. కోపగించుకునేవాడు డబ్బు ఖర్చు అవుతున్నందుకు. తప్పని పరిస్థితిలో నాన్న తనని పెంచేవాడట. చదువు చెప్పించనన్నాడట. తననేం ఉద్ధరించక్కర్లే దన్నాడట. ఈ ఖర్చంతా వృధానేనట... బతకని నా మీద ఈ ఖర్చేమిటి అనేవాడట తండ్రి.

గోపాలం ఎన్నోసార్లు విన్నాడు. తల్లి అక్కడా ఇక్కడా అంటూ ఉండటం... అప్పుడు పాపాయమ్మ గొంతులో వణుకు, ఆందోళన చూశాడు. కళ్ళల్లో నీళ్ళు చూశాడు. తను కడుపులో పడినప్పట్నుంచే, తండ్రి దూరంగానే ఉంచేవాడుట... చివరికి అమ్మమ్మ... తాతయ్యకూడా మందులు, ఇంజక్షన్లు, టానిక్కులు ఇప్పించేవారు కాదుట. తల్లి తన జీవితాన్ని కథలుగా చెప్పేది. లాగులు, చొక్కాలు, పలకలు, పుస్తకాలు ఎప్పుడూ కరువేనట.

పాపాయమ్మ గోపాలం గురించి బెంగ పెట్టుకునేది కొడుకు అనారోగ్యం గురించి. తను బతకాలని చన్నీటి స్నానాలు చేసేది. దేవుళ్ళని ప్రార్థించేది. నోములు, వ్రతాలు, పూజలు చేసేది. వారంలో ఏడు రోజులు ఒంటిపూట భోజనం చేసేది. ఎట్లాగో స్కూలుఫైనలు పాసయ్యాడు గోపాలం. అప్పుడు చూడాలి పాపాయమ్మ ముఖంలోని సంతోషం, ఆనందం. ఏ మూలో గోపాలంకి అదృష్టం ఉండటంతో అప్రయత్నంగానే ఉద్యోగం వచ్చింది.

కాలచక్రం పరుగులో తమ్ముళ్ళు. చెల్లెళ్ళు చదువులు పూర్తి చేశారు. వివాహాలు చేసుకున్నారు. గోపాలం కూడా పెళ్ళి చేసుకున్నాడు. పిల్లలు కలిగారు.

తండ్రి తరచు గోపాలంకు ఉత్తరం రాసేవాడు డబ్బు పంపించమని... ఏం చేస్తాడు? లేకపోయినా అప్పుచేసి మరీ పంపేవాడు. ఆ విధంగా తను మొదటినుంచే ఆర్థికంగా సాయపడుతూండేవాడు. ఇది తల్లికి తెలియదా... తండ్రి చెప్పడా అయినా ఒకరు చెప్పాలా!

"పెద్దాడు పూర్తిగా మారిపోయాడు. ఎంతసేపూ తన పెళ్ళాం, పిల్లలు, ఇల్లు... అంతే... తండ్రి పోయాక చెల్లెళ్ళు, తమ్ముళ్ళు, అమ్మ ఎవరికీ అంటున్నాడు..." అంటూ యాగీ చేయడం గోపాలంకు తెలిసింది.

అదే ఆయన్ను బాధిస్తోంది.

తండ్రి బతికున్నప్పుడు గోపాలంకు ఉత్తర వచ్చింది. "ఒరేయ్... అబ్బాయ్... నీ పె చెల్లెలు ఇల్లు కట్టుకుంటుందట. డబ్బు సాయ చేయాలి. అది అప్పుచేస్తే వడ్డీ చెల్లించలేద కాబట్టి నా మాటవిని వెంటనే డబ్బు సర్దా చేయాలి" అంటూ...

అప్పటికి గోపాలం రిటైరయ్యాడు కాబట్ట ఆఫీసునుంచి వచ్చిన సొమ్ము మంచి వలబైవే పంపాడు కాని ఆ కృతజ్ఞత పదరు చెల్లె కృతఘ్నత రూపంలో చెల్లించింది... గోపా తన కూతురుని కోడలుగా చేసుకోమని ఉత్తర రాసినప్పుడు "నవ్వు నాకు చదు చెప్పించవచ్చు. పెళ్ళి చేసి ఉండవచ్చు. ఇం నిర్మాణానికి డబ్బుసాయం చేసి ఉండవచ్చు నువ్వు కోరితే వడ్డీ ఇవ్వగలను. అంతేగాని విషయాన్ని ఈ వ్యవహారంకు ముడిపెట్టవద్ద నా మేనకోడలు పల్లగా ఉన్నా నేను సరిపెట్ కోగలను. కాని నా కొడుకుని నేను ఒప్పించలే కదా. మనం చూడవలసింది పిల్లల ఇష్టా పరదాలు. నీ మనసు కష్టపెడితే ఏమీ అనుకో ఇలా రాస్తున్నాను. ఇంతకన్న ఎక్కువ రాయలేను" అంటూ...

గోపాలంని ఆ మాటలు కొన్నా బాధించాయి. ఇది డబ్బు ప్రపంచం. ఇక్క ప్రేమలు, అభిమానాలు, ఆప్యాయత గౌరవాలు, రాకపోకలు డబ్బుతోటే ఉంటాం డబ్బిస్తేనే పెరుగుతాయి. చెరువులో నీళ్ళుం కప్పలు చేరతాయో లేదో... బెల్లం చుట్ ఈగలు ముసురుతాయో లేదో... క డబ్బులో పవరు చాలా ఉంది.


మరో సందర్భంలో పాపాయమ్మ గోపాలం ఉత్తరం రాసింది. "నీ ఆఖరిచెల్లెలు ఆర్థికం చాలా బాధపడుతోంది. దానికి ఏదో జబ కాబట్టి కొన్నాళ్ళు నీ దగ్గరుంచుకుని వైద చేయించు. అది కుదరకపోతే ఓ మూడువే పంపిస్తే దాని తిప్పలు అది పడుతుంది.

పల్లకి సచిత్ర వారపత్రిక 29-12-9

తమ్ముళ్ళని అడిగితే లేదన్నారు. దేవుడిదయవల్ల నీ కొడుకులు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఆడపిల్లలకు వివాహాలు చేసి హాయిగా కాలక్షేపం చేస్తున్నావు. మీ నాన్న ఉంటే ఆయనే రాసే వారు. కాని ఆ మాయదారి దేవుడు మిమ్మల్ని తండ్రి లేనివాడిని చేశాడు'' అంటూ.

గోపాలం పాపాయమ్మకు ఉత్తరం రాశాడు వెయ్యిరూపాయలు పంపిస్తూ! నా దగ్గరికి వచ్చేవాళ్ళంతా డబ్బు కోసమే వస్తున్నారని పిస్తోంది. ఇక్కడడబ్బు చెట్టుగాని, డబ్బుగని గాని లేదు. ఇకపై ఎవరికీ డబ్బు ఇవ్వదలచుకోలేదు. అది నిష్టూరం చాలు. ఇది వరకు వీరెండో అల్లుడు పుష్కరం క్రితం ఎనిమిదొందలు తీసుకున్నాడు. ఇంతవరకూ అతీగతీ లేదు. ఇకమూడో అల్లుడు నాలు గొందలడిగితే నా దగ్గరున్నప్పుడు ఇస్తాలేఅన్నాడు. నాలుగో అల్లుడు ఇదిగో అదిగోఅని ఆరేళ్ళనుంచి పాటపాడుతున్నాడు. ఇకమీద ఎవరికీ డబ్బు ఇమ్మని సిఫార్సు చేయకు.





నా పిల్లలకు సాయపడకుండా నీ అల్లుళ్ళకు ఇప్పించమనటం న్యాయమంటావా'' అంటూ. ఉత్తరం చదివి పాపాయమ్మ కూతుళ్ళదగ్గర అంది'' పెద్దాడు మారిపోయాడు. వాడిలో స్వార్థం పెరిగిపోయింది. వాడికి చెల్లెళ్ళు అవసరంలేదు'' అని.

పాపాయమ్మ ఏడాదిలో ఆరునెలలు గోపాలందగ్గర ఉంటుంది. మూడు నెలలు ముగ్గురు కొడుకుల దగ్గరుంటుంది. మిగిలిన మూడు నెలలు సొంత ఇంట్లో... సొంత ఊరులో ఉంటుంది. ఆ ఊళ్ళోనే ఓ కూతురూ ఉంటోంది. మాటసాయానికీ, పలకరింపుకూ వస్తుంటుంది.

ఓసారి పాపాయమ్మ గోపాలం దగ్గర కొచ్చినప్పుడు చెప్పింది'' నీపెద్ద చెల్లెలు, కూతురి వివాహం చేస్తోంది. శుభలేఖ చూశావుగా... ఎప్పుడు వెళుతున్నట్లు'' అని.

"ఇంకా నాలుగునెలలు టైముందిగా... ఇప్పట్నుంచే కంగారెందుకు. నేను వెళ్ళలేను అంతదూరం. మా పెద్దబ్బాయిని పెళ్ళాన్ని వెళ్ళమంటాను" అన్నాడు గోపాలం.

"అదేమిట్రా అలా అంటావు. మీ నాన్న బతికుంటే ఇలాగంటావా" అంటూ మండి పడింది ఆవిడ.

"నువ్వు ఏమైనా అనుకో... ఈ రైళ్ళల్లో అంత దూరం నేను ప్రయాణం చేయ లేను."

"నువ్వు డబ్బు లెక్కవేసుకొంటున్నావు. అందుకే రానంటున్నావు..." పాపాయమ్మ విరుచుకు పడింది.

గోపాలం బాగా అప్‌సెట్ అయ్యాడు తల్లిధోరణికి. "నేను డబ్బుకి కక్కుర్తిపడి, నాగురించే ఆలోచించేవాడినయితే నా తమ్ముళ్ళు చదువుకొనే వాళ్ళుకారు. నీ కూతుళ్ళకి వివాహాలు అయ్యేవికావు. మీరంతా అడిగినప్పుడల్లా డబ్బు పంపేవాడిని కాను. ఈపాటికి ఏడెనిమిది లక్షలు దాచుకునే వాడిని. నీ మొగుడి ప్రయోజకత్వం వల్లనే చదువులు... వివాహాలు అయ్యాయను కుంటున్నావా... నన్ను ఎలా పెంచావో మరిచి పోయావా లేక నాన్నకు తెలియదా" అనాలనుకున్నాడు. కాని ఏదో సిక్స్త్ సెన్సు ఆవేశాన్ని కోపాన్ని వారించింది.

ఇదంతా తరచు ఆలోచిస్తుంటే పాపాయమ్మకు రెండు నెలల తరువాత గుండెపోటు వచ్చింది. ఆ సమయంలో గోపాలం, భార్య ఎదురింట్లో పెళ్ళి చూపులు జరుగుతుంటే వెళ్ళారు. ఇంట్లో ఉన్న మూడేళ్ళ పాప, కిందపడి కొట్టు కుంటున్న పాపాయమ్మను చూసి కంగారుగా భయంతో వెళ్ళి చెప్పింది" తాతా... ముత్తమ్మమ్మ కిందపడిపోయింది" అంటూ. దగ్గర్లోఉన్న డాక్టరుచూసి పెద్దాసుపత్రికి తీసుకెళ్ళ మన్నాడు. పాపాయమ్మను ఓ ప్రైవేటు నర్సింగు హోములో చేర్పించాడు గోపాలం. ఆవిడక్కడ పదిరోజులుంది.

గోపాలం అయిదువేలు ఖర్చుచేశాడు చికిత్సకు. "ఆవిడకు పూర్తి విశ్రాంతి అవసరం. అప్‌సెట్ అయ్యే అవకాశాలు రానీయకండి" అంటూ డాక్టరు సలహా ఇచ్చాడు. అలాగే చేస్తూ వచ్చాడు గోపాలం.

పాపాయమ్మ ఈ వివాహం విషయంలో ప్రస్తావిస్తూనే ఉంది కొడుకుతో. "అందరం వెళదాం" అని అంటూ ఉండేవాడు.



**"శేష్ భాగ్"**

రమ్యకృష్ణ తన అందాలతో ప్రేక్షకులకు వెర్రెక్కిస్తూ, కిర్రెక్కిస్తూ హిట్స్ మీద హిట్స్ కొడుతోంది.ఆమె మెడ,నడుం, మెడకింద లోయ, బొడ్డు, అరటి బోదెల్లాంటి తొడలు, పిక్కలు, నడుముకు రెండు వైపులా పడుతూ, పోతూ, పిచ్చెక్కిస్తూ ఉండే చిరు ముడతలు ఆమె తెల్లని నున్నని బాహు మూలాలు చూస్తూ ఇంకా రమ్యకృష్ణలో మనం చూడాల్సిన 'శేష్‌భాగ్' ఏం మిగిలి ఉందబ్బా అని ఆలోచనల్లో మిగిలి పోయారు. రమ్యకృష్ణ, ట్రై టు హెల్ప్ దెమ్.

తల్లికిలా ఉందని తెలియగానే తమ్ముళ్ళు, చెల్లెళ్ళు, వాలిపోయారు... ఒక్క పెద్ద చెల్లెలు తప్ప.

"అమ్మని పెళ్ళికి తీసుకురావద్దు. నువ్వేటూ అమ్మ దగ్గరుండాలి కాబట్టి నువ్వు రాలేవు" అంటూ చెల్లెళ్ళు, తమ్ముళ్ళు గోపాలంతో అన్నారు.

గోపాలం సరే అన్నాడు.

పెళ్ళి బహుమతిగా అయిదొందలు ఇచ్చి పంపాడు వారితో గోపాలం.

పెళ్ళి వారం రోజులుందనగా మొదలెట్టింది పాపాయమ్మ "పెద్దమ్మాయి నన్ను చూసేందుకు రాలేదు పెళ్ళి పనుల్లో ఉందేమో. పెళ్ళికి వెళ్ళాలిగా మనం" అంటూ.

"పెళ్ళికి నువ్వెళ్ళటం అంత మంచిదిగాదు. అక్కడ నీకు ఏదైనా ప్రమాదం జరిగితే నీ పెద్దకూతురు నన్ను నానా తిట్లు తిడుతుంది. ఓ మూడు నెలలు నువ్వు బాగా విశ్రాంతి తీసుకున్నాక వెళదాంలే... లేదంటావా నీ ఇష్టం" అన్నాడు గోపాలం.

పాపాయమ్మ ఏమీ మాట్లాడలేదు. వివాహం అయిపోయింది. అప్పట్నుంచే పాపాయమ్మ దృష్టి వారి మీదకు మళ్ళింది. "నేనింక మన ఊరు వెళ్ళి పోతాను. నాకిక్కడ ఉండాలనిపించటం లేదు" అంటూ.

"అక్కడ వైద్య సదుపాయం సరిగా లేదు. అక్కడ వారందరినీ ఎందుకు బాధ పెడ్తావు" అన్నాడు గోపాలం.

పాపాయమ్మ వినిపించుకోలేదు. గోపాలం తల్లిని తీసుకెళ్ళి దిగబెట్టి వచ్చాడు. ఏ క్షణంలో ఎలా ఉంటుందోనని ఆవిడ కొన్ని పంపకాలు చేసేసింది. భర్త తనపేర రాసిన ఇంటిని ముగ్గురు కొడుకులకు రాసేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లోని పదిహేనువేల రూపాయలు కూతుళ్ళు నలుగురూ పంచుకున్నారు. వెండి సామానులు కోడళ్ళకు ఇచ్చింది. తన ఒంటిమీది బంగారాన్ని కూతుళ్ళు తీసుకున్నారు.

గోపాలంకు ఏమీ ఇవ్వలేదు తల్లి. అవసరం తీరిన మనుషులు ఎలా ప్రవర్తిస్తారో పాపాయమ్మ మరోసారి గ్రహించింది. ఆవిడ ఆరోగ్యం పాడవుతోంది.ఎవరూ పట్టించుకోటం లేదు. ఏదో మాత్రలు తెచ్చి ఇస్తున్నారు. గ్లాక్సోజు, బ్రెడ్డు, బార్లీ అసలే లేవు. చివరికి కాఫీ ఇచ్చే మనిషి కరువయ్యాడు. తమకు లభించే వరకూ అడుగులకు మడుగులొత్తిన కూతుళ్ళు, అల్లుళ్ళు అడ్రస్సులు మార్చేశారు. కొడుకులు వినిపించుకోవటం లేదు.

రాలిపోయే పండు మీద ఎవరికి శ్రద్ధ ఉంటుంది? "వెళ్ళి గోపాలం అన్నయ్య దగ్గరుండు. ఈ ఊళ్ళో ఏం ఉందని" అంటూ చీదరించుకున్నారు రక్తం పంచుకు పుట్టిన పిల్లలు. రోజు రోజుకీ నిరాదరణ ఎక్కువైంది తనకు.

ఒక్క నెలలో పది ఉత్తరాలు రాయించింది పాపాయమ్మ గోపాలంకు. అన్ని విషయాలతో ముఖ్యంగా తనని తీసుకెళ్ళమని.

గోపాలంకు తల్లి మాటలు గుర్తుకొచ్చాయి. విసుర్లు... పుల్ల విరుపు మాటలు గుర్తుకొచ్చాయి. తండ్రి గుర్తుకొచ్చాడు. చిన్నప్పటి తన జీవితం గుర్తొచ్చింది. తమ్ముళ్ళు, చెల్లెళ్ళు గుర్తుకొచ్చారు. మరెన్నో గుర్తుకొచ్చాయి. ఏం చేయాలో అర్థం కాలేదు. తోచలేదు. ఎందుకు చేయాలో అర్థం కాలేదు. తోచలేదు. ఇప్పుడు ఆవిడతో తనకేం పని, అవసరం అని కూడా తోచింది.

అమ్మ తనని తొమ్మిది నెలలు కడుపులో దాచుకుంది. ఆ తరువాత "అమ్మా" అని పిలిచే అవకాశం సంవత్సరాలుగా ఇస్తోంది. తనింకెంత కాలం "అమ్మా" అనగలడు. ఆ తరువాత అమ్మ బొమ్మ ఫోటో లోంచి పలుకుతుందా! ఏం అన్నా, చేసినా అమ్మ అమ్మే! అందుకే గోపాలం పాపాయమ్మ దగ్గరకు బయలుదేరాడు. ○